నగరవాసులకు మేయర్ శుభాకాంక్షలు

వరంగల్, జనవరి 13 : వరంగల్ మహానగర ప్రజలకు మేయర్ గుండు సుధారాణి సంక్రాంతి, భోగి, మకర, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో సంతోషాలు, కొత్త వెలుగులు నింపాలని ఆమె ఆకాంక్షించారు.

కైట్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయండి : కలెక్టర్

హనుమకొండ చౌరస్తా, జనవరి 13 : సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 14న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 'కైట్ ఫెస్టివల్'ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, సీపీ అంబర్ కిశోర్ ఝా, గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్ బాషా పాల్గొంటారని, వీక్షకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని తెలిపారు.

సంక్రాంతిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

జిల్లా ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

రేపు పరకాలలో భజన పోటీలు

పరకాల, జనవరి 13 : పట్టణంలోని షిర్డీసాయి సత్సంగ్ మందిర్ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం భజన పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు కాటూరి రామకృష్ణాచార్యులు తెలిపారు. మొదటి విజేతకు రూ.15,016, ద్వితీయ రూ.10,016, తృతీయ రూ.8,016, పాల్గొన్న ప్రతి భజన మండలికి రూ.2,016 నగదు అందిస్తామని పేర్కొన్నారు. 12 మందికి తక్కువ కాకుండా సభ్యులు ఉండాలని, వివరాలకు 9491531226, 9848646446 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేటరూరల్, జనవరి 13: బీజేఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. మాదన్నపేట గ్రామానికి చెందిన భారత జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తడిగొప్పుల మల్లేశ్ ఆధ్వర్యంలో క్యాలెండర్లను రూపొందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ రాజ్‌కుమార్, భారత జాగృతి నాయకులు ప్రవీణ్, సంతోష్, రాజు, రాకేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : సీపీ

కాజీపేట, జనవరి 13 : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సీపీ అంబర్ కిశోర్ ఝా సూచించారు. ఫాతిమా-దర్గా రోడ్డులోని మౌంట్ ఫోర్టు హైస్కూల్ వార్షికోత్సవం శనివారం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంతోని పొలిశెట్టి పాల్గొన్నారు.

కార్పొరేటర్ కవితకు నన్నపునేని పరామర్శ

కవితను పరామర్శిస్తున్న నరేందర్

కాశీబుగ్గ, జనవరి 13: గ్రేటర్ 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితా రాజు యాదవ్ తండ్రి ఇటీవల మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

గీసుగొండ, జనవరి 13 : గ్రేటర్ 15వ డివిజన్ గొర్రెకుంట ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు రమేశ్‌బాబు, హెచ్ఎం జ్యోతిర్మయి, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఇల్లు అమ్మబడును
184 గజాల ఇంటి స్థలంలో 104 గజాల RCC Building 3 రూమ్స్ ఒకదానిలో అటాచ్ బాత్‌రూం, హాల్-స్టోర్ రూమ్. మిగిలిన 80 గజాలలో Open place. రెండు వైపుల నుండి దారి, Two Side Water Tap. సంప్రదించవలసిన చిరునామా: Machli Bazar, Jhanda, Hanamkonda.
9618328009
8919869665

డాక్యుమెంటు పోయినది
కానాల శ్రీకాంత్, S/o. వీరన్న, R/o. H.No. 11-16-95/G/103, కాశిబుగ్గకు చెందిన వారి ప్లాటు ఏనుమాముల శివారులోని మణికంఠ కాలనీ, రోడ్ నెం. 7, ప్లాట్ నెం. 22, డాక్యుమెంటు నెం. 1735/1982 మండిబజార్ ప్రాంతంలో పోయినది. దొరికిన వారు సంప్రదించగలరు.
9866732935

అంజనా హోమియో క్లినిక్
★అంజనా హోమియో క్లినిక్ డా॥.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర. సెల్: 9959638214.
NTW-323110

OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580

LEASE/ RENT
★SVSL ARCADE for Corporate IT-Banks, Retail, Co-Working, Super Markets, Show Rooms etc., 10725 Sq.Fts built-up Buildings, Near: EPF Office, New Darga, NIT Road, Wgl. Cell: 8463900555, 9849197838.
NTW-323112

CHANGE OF NAME
★I, SHWETHA BINDU MASHETTI, R/o. H.No. 11-14-134, Manikanta Green Homes Apartment, Kasibugga, Warangal-506 002, T.S. Changed My Name as SWETHA GUNDA, W/o. Raghuram Gunda.
NT-319336

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- క్యాతంపల్లి నూతన జీపీ కార్యాలయం ప్రారంభం
- అంబేద్కర్ విగ్రహావిష్కరణ

క్యాతంపల్లి పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్, జనవరి 13 : నియోజవకర్గ అభివృద్ధికి కృషి చేస్తానని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రూ. 20లక్షలతో నిర్మించిన మండలంలోని క్యాతంపల్లి నూతన జీపీ కార్యాలయం ప్రారంభించడంతో పాటు గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. గత ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులను రద్దు చేయొద్దని, రాజకీయాలకతీతంగా ప్రగతి పనుల్లో భాగస్వాములం అవుతామని పేర్కొన్నారు. దళిత బంధు పథకం నిధులు కలెక్టర్ల ఆధీనంలో ఉన్నాయని, లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇదే పథకం కింద రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పిందని, ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిధుల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. గ్రామంలో రెండు కమ్యూనిటీ హాల్స్ నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామస్తులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అవనిజరెడ్డి, జడ్పీటీసీ పిట్టల శ్రీలత, ఎంపీడీవో జవహర్‌రెడ్డి, ఎంపీవో కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చాడ నర్సింహారెడ్డి, మహేందర్, రాజు, మహేందర్, భిక్షపతి పాల్గొన్నారు.

పీజీ విద్యార్థి సస్పెన్షన్ రద్దు

వరంగల్ చౌరస్తా, జనవరి 13: కేఎంసీ అనస్థీషియా పీజీ మొదటి సంవత్సరం విద్యార్థిని ధరావత్ ప్రీతి ఆత్మహత్య కేసులో యాంటీ ర్యాగింగ్ కమిటీ తీర్మానాన్ని హైకోర్టు రద్దు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అనస్థీషియా ద్వితీయం సంవత్సరం విద్యార్థి సైఫ్ అలీ అభ్యర్థన మేరకు కోర్టు ఉత్తర్వులను అనుసరించి యాంటీ ర్యాగింగ్ కమిటీ పునఃవిచారణ జరిపింది. ఇందులో నిందితుడిపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం ఉందని నమ్మిన కమిటీ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ సస్పెన్షన్ సరైనదిగా మరోమారు తీర్మానించి కోర్టుకు అందజేసింది. అయితే, నిందితుడి వాదనను సమర్థిస్తూ కమిటీ తీర్మానాన్ని రద్దు చేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు అందుకున్న కేఎంసీ ప్రిన్సిపాల్, అధికారులు కమిటీ తీర్మానం అమలయ్యేలా చూడాలని కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు.

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడి మృతి

రాఘవులు(ఫైల్)

ఖిలావరంగల్, జనవరి 13: ఖిలావరంగల్‌కు చెందిన తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తీగల రాఘవులు గౌడ్(83) అనారోగ్యం తో శనివారం మృతి చెందాడు. రాఘవులుకు భార్య రాధమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు. రాఘవులు మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, 38వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దాయోదర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

రైలు నుంచి పడి యువకుడు..

ఖిలావరంగల్, జనవరి 13: వేగంగా వెళ్తున్న రైలులో నుంచి ప్రమాదవశాత్తు పడి ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన వంచనగిరి రైల్వేగేట్ సమీపంలో జరిగింది. వరంగల్ జీఆర్పీ సీఐ జీ నరేశ్ కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాకు చెందిన సౌరవ్‌సింగ్(23) ఖమ్మంలో టైల్స్ మేస్త్రీగా పని చేస్తున్నాడు. స్వగ్రామానికి వెళ్లేందుకు కొంతమంది మిత్రులతో కలిసి ఖమ్మం రైల్వే స్టేషన్‌లో తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. వంచనగిరి రైల్వేగేటు సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు రైలులోని నుంచి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ వెల్లడించారు.

డీలర్‌షిప్ పేరుతో మోసం

- రూ. 1.11 లక్షలు కాజేసిన సైబర్ నేరగాడు
- పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు

హసన్‌పర్తి, జనవరి 12: ఫర్టిలైజర్ డీలర్‌షిప్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పిన సైబర్ నేరస్తుడు ఓ యువకుడికి మోసం చేసిన ఘటన మల్లారెడ్డిపల్లిలో జరిగింది. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కేతపాక ప్రశాంత్(28) సెల్ ఫోన్‌కు గత నెల 30న గుర్తుతెలియని వ్యక్తి కాల్ చేశాడు. తాను ఐఎఫ్ఎఫ్‌సీసీ ఫర్టిలైజర్ కంపెనీ నుంచి మాట్లాడుతున్నానని నమ్మబలికాడు. ఫర్టిలైజర్ డీలర్‌షిప్ ఇప్పిస్తానని మాటల్లో దింపాడు. అతడి మాటలు నమ్మిన ప్రశాంత్ తన వివరాలు పంపించాడు. సైబర్ నేరగాడు మళ్లీ ఫోన్ చేసి డీలర్‌షాపునకు కొంత డబ్బు చెల్లించాలని చెప్పగా.. ముందుగా ప్రశాంత్ ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించాడు. మళ్లీ ఫోన్ చేసి అగ్రిమెంట్, కెమికల్ లైసెన్స్ కోసం మరికొంత డబ్బు పంపించాలని కోరాడు. ఇలా ప్రశాంత్ దఫదఫాలుగా ఈ నెల 8వ తేదీ వరకు మొత్తం రూ. 1.11 లక్షలు పంపించాడు. అనంతరం అతడికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. తాను మోసపోయానని గ్రహించిన ప్రశాంత్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

మొబైల్ షాప్ మేనేజర్‌పై కేసు

సుబేదారి, జనవరి 13 : మొబైల్ షాప్ మేనేజర్‌పై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. వడ్డేపల్లికి చెందిన మిట్టపల్లి రాజేశ్ మనుమకొండ చౌరస్తాలోని టచ్ కార్పొరేట్ మొబైల్ షాప్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 8న సెల్‌ఫోన్ల విక్రయాల ఆడిట్ రిపోర్ట్‌లో రూ.2.75లక్షల తేడా వచ్చింది. దీనిపై రాజేశ్‌ను కంపెనీ వివరణ కోరగా, అతడు పని మానేశాడు. శనివారం మొబైల్ షాప్ ప్రతినిధి రాజేశ్‌పై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

న్యూశాయంపేట, జనవరి 13: హనుమకొండ న్యూశాయంపేట పద్మాక్షిరోడ్‌లో శనివారం ఉదయం కుక్కలు ముగ్గురిపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే గమనించిన స్థానికులు వారిని చికిత్స నిమిత్తం ఎంజీఎం దవాఖానకు తరలించారు. కాలనీల్లో కుక్కల స్వైరవిహారం చేస్తున్నాయని వెంటనే వాటి నుంచి కాపాడాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

కొత్తకొండ వీరభద్రస్వామికి వీరబోనం

దామెర నుంచి బయలు దేరిన కుమ్మరి కులస్తులు

దామెర : వీరబోనంతో బయలుదేరిన కుమ్మరి కులస్తులు

దామెర, జనవరి 13 : కొత్తకొండ వీరభద్రస్వామికి వీరబోనం సమర్పించేందుకు దామెరకు చెందిన కుమ్మరి కులస్తులు శనివారం ఎడ్లబండ్లపై బయలు దేరారు. ఆనాదిగా వస్తున్న సంప్రదాయానికి అనుగుణంగా దామెరుప్పుల వంశస్తులు ప్రత్యేక పూజలు చేసి, ఏటా జరిగే స్వామివారి జాతర ప్రారంభ రోజు వీరబోనం సమర్పిస్తున్నారు. కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం చుట్టూ వీరబోనంతో ఎడ్లబండ్ల ప్రదక్షిణ చేసిన తర్వాతే జాతర ప్రారంభమవుతుందని దామెరుప్పుల వంశస్తులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కల్పన, దామెరుప్పుల శంకర్, ఐలేశ్, మహేశ్, మధు, కిరణ్, నాగరాజు, దేవరాజ్ పాల్గొన్నారు.

వీరభద్రుడికి లక్ష బిల్వార్చన

భీమదేవరపల్లి : కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు బలిహరణ పూజలు చేసిన అనంతరం మూడు ఆకులు కలిగిన బిల్వాలతో స్వామివారికి అలంకరించారు. ఈవో కిషన్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు రాజయ్య, రాంబాబు, వీరభద్రయ్య, శరత్‌చంద్ర, సిబ్బంది సంజీవరెడ్డి, రామకృష్ణారావు, మల్లారెడ్డి, రాజయ్య, సందీప్ పాల్గొన్నారు.

కొత్తకొండ జాతరకు స్పెషల్ బస్సులు

హనుమకొండ చౌరస్తా : కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు వరంగల్-1 డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు తెలిపారు. శనివారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ జాతరలో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. హనుమకొండ, హసన్‌పర్తి, ఎల్కతుర్తి, ముల్కనూర్ మీదుగా కొత్తకొండకు బస్సులు నడుస్తాయన్నారు. పెద్దలకు రూ.60, చిన్నారులకు రూ.30 టికెట్ ధర నిర్ణయించామని తెలిపారు.

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ


రాయపర్తి : కాట్రపల్లిలో బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి/వరంగల్‌చౌరస్తా, జనవరి 13: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాట్రపల్లిలో సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య తండ్రి సోమయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని, తిర్మలాయపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దొంతరబోయిన యాదగిరి తండ్రి యాకయ్య మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బండి ఎల్లాగౌడ్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎర్రబెల్లి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, బోనగిరి ఉప్పలయ్య, మండల శ్రీధర్ ఉన్నారు. అలాగే, గ్రేటర్ 43వ డివిజన్ పరిధిలోని సిల్వర్ క్రౌన్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎర్రబెల్లి పాల్గొని పద్మశాలీ క్లబ్ చైర్మన్ రామా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ట్రాక్టర్ బ్యాటరీల చోరీ

ఎల్కతుర్తి, జనవరి 13 : మండలంలోని దండేపల్లి, సూరారం, వీరనారాయణపూర్ గ్రామాలకు చెందిన పలువురి ట్రాక్టర్ల బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. దండేపల్లికి చెందిన నాయినేని రాజు, పామెర విద్యాసాగర్, నాయినేని బాపురావు, పానుగంటి లక్ష్మారెడ్డి, వేల్పుల వెంకన్న, సూరారం గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి లింగారావు, బచ్చు రాజేశ్వర్‌రావు, మేకల తిరుపతి, సాయిలు, బుచ్చిరెడ్డి, పొలాటి గోపాల్‌రావు, సంపత్‌రావు, వీరనారాయణపూర్‌కు చెందిన మొగిలి తమ ట్రాక్టర్లను ఇళ్ల ఎదుట నిలిపి ఉంచారు. కాగా, శనివారం ఉదయం ట్రాక్టర్ల వద్దకు వెళ్లి చూడగా, బ్యాటరీలు దొం గిలించినట్లు గుర్తించారు. అలాగే ఎల్కతుర్తికి చెందిన సుదర్శన్‌రెడ్డికి చెందిన టిల్లర్ ట్రెర్లు, 80 లీటర్ల డీజిల్‌ను సైతం దొంగలు అపహరించారు. మొత్తం సొమ్ము విలువ రూ.1.50లక్షలు వరకు ఉంటుందని బాధితులు తెలిపారు.

రెడ్డిపాలెంలో..

గీసుగొండ, జనవరి 13 : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ రెడ్డిపాలెంకు చెందిన కల్యాణ్‌రామ్ శుక్రవారం భద్రాచలం వెళ్లాడు. అతడి భార్య సౌందర్య తన పుట్టింటికి వెళ్లింది. భర్త ఇంటికి వస్తున్నానని చెప్పడంతో ఆమె ఇంటికి వచ్చింది. కాగా, అప్పటికే ఇంటి తాళాలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న రెండు జతల కమ్మలు(10 గ్రాములు) మరో 25 గ్రాముల ఇతర ఆభరణాలతో పాటు రూ. 18 వేల నగదు ఎత్తుకెళ్లారు. వెంటనే బాధితురాలు సౌందర్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జాగ్రత్త!

కాశీబుగ్గ, జనవరి 13: సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని మట్టెవాడ సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. ఇండ్లలో చోరీలు జరిగే అవకాశం ఉన్నందున శనివారం ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. ఎక్కువ రోజులు వెళ్లే వారు తమ వెంట విలువైన వస్తువులను తీసుకెళ్లాలని కోరారు. ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి చెప్పి వెళ్లాలని సూచించారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం

కమలాపూర్, జనవరి 13 : మండలంలోని శనిగరం గ్రామంలో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఎంపీపీ రాణీశ్రీకాంత్, అర్చకుడు శ్యాంసుందరాచారి పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి జాతర ప్రారంభం

చెన్నారావుపేట, జనవరి 13: లింగగిరి పెద్దగుట్టపై వెలిసిన చెన్నకేశవస్వామి జాతర శనివారం ప్రారంభమైది. 14న గోదాదేవి కల్యాణం, 15న మహాజాతర, నృత్యకళాకారుల నాట్య, ప్రభబండ్ల ప్రదర్శన, 16న స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ తెలిపింది.

సంశోధిని-23 పోస్టర్ ఆవిష్కరణ

హసన్‌పర్తి, జనవరి 13: ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియానికి సంబంధించిన సంశోధిని-23 వాల్ పోస్టర్‌ను ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. సంశోధిని కార్యక్రమం ఫిబ్రవరి 2, 3వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కేయూ సీఐ ఈబ్బయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ నరసింహారావు, ప్రభాకరాచారి పాల్గొన్నారు.

'వరంగల్‌కు జిల్లా కోర్టును మార్చాలి'

ఖిలావరంగల్, జనవరి 13: హనుమకొండలో ఉన్న వరంగల్ జిల్లా కోర్టును వరంగల్‌కు మార్చేలా చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్నవిధంగా న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని న్యాయవాది, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన హైదరాబాద్‌లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛంతోపాటు వినతిపత్రం అందజేశారు.

సంస్కృతీ సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలి

పరకాల, జనవరి 13 : సంస్కృతీంప్రదాయాలకు రాబోయే తరాలకు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత-రామకృష్ణ అన్నారు. పట్టణంలోని పద్మశాలి భవనంలో కౌన్సిలర్ పూర్ణాచారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, డాక్టర్ లలితాదేవి, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు శనిగరపు రజిని, మార్క ఉమాదేవి, నాగబండి జమునారాణి, వకుళాదేవి, మార్త ప్రమీల పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌లో సంక్రాంతి సంబరాలు

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.2,116, రెండో బహుమతి రూ.1,116, మూడో బహుమతి రూ.516తో పాటు కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు చైర్మన్ విజయచందర్‌రెడ్డి తెలిపారు. వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్‌రావు, చెన్నమనేని జయశ్రీ పాల్గొన్నారు.

పరకాల : విజేతలకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ చైరపర్సన్ సోదా అనిత, లలితాదేవి, కౌన్సిలర్లు

హనుమకొండ చౌరస్తా : బహుమతులతో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

అగ్రంపహాడ్ జాతరకు నిధులు మంజూరు

- అభివృద్ధి పనుల కోసం రూ.59.65లక్షల కేటాయింపు
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు

సీఎం రేవంత్‌రెడ్డికి వివరిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు, జనవరి 13 : మినీ మేడారం అగ్రంపహాడ్ సమ్మక్కసారలమ్మ జాతరకు ప్రభుత్వం రూ.59.65 లక్షలు మంజూరు చేసిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు తాగునీరు, పారిశుధ్యంతో పాటు ఇతర వ